పత్రికా ప్రకటన-1 రంపచోడవరం ఆగష్టు 4,2020.

అర్హత కలిగిన ప్రతి గిరిజన కుటుంబానికి అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 క్రింద వారి సాగులోవున్న భూములకు నిబంధనలకు అనుగుణంగా పట్టాలు జారీకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కార్యాలయపు ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ అన్నారు. మంగళవారం ఆయన విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టరులో స్దానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిపాడులో చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో రాష్ట్ర స్దాయి ఉన్నతాధికారులుతో సమావేశం నిర్వహించి అటవీ హక్కుల గుర్తింపు చట్ట ప్రకారం మూడవ దశలో పంపిణీకి తీసుకున్న చర్యలును ఆయన సమీక్షించారు. ఆగష్టు 15 నాటికి అర్హత కలిగిన లబ్దిదారులకు భూములపై హక్కుల సంక్రమింపజేమడానికి అన్నిచర్యలు పక్కాగా తీసుకోవాలని ఆదేశించారు. గిరిజనులు అడవి తల్లిని ,అటవీ భూములను నమ్మకొని నిత్యం కొండకోనల్లో తిరుగుతూ జీవనాన్ని సాగిస్తున్న గిరిజనులకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం ఒక వరంగా మారి అండగా నిలుస్తోందన్నారు. తరతరాలుగా అటవీ భూములను సేద్యం చేసుకుని బ్రతుకున్నప్పటికి వాటిపై హక్కులు లేకపోవడంతో నాది అనే హక్కు వారికి కలుగలేదని ఇప్పుడు వచ్చిన ఈ చట్టం ద్వారా వారికి హక్కులు సంక్రమిస్తున్నాయన్నారు. ప్రకృతి సంపదను రక్షించుకొని వాటిని పునర్జీవింపజేయడానికి రూపొందించిన ఈ చట్టం వారి పాలిట వరంగా మారిందన్నారు. తదనుగుణంగా వారికి భూములపై రైతుభరోసా వంటి రుణాలు, రాయితీలు లబిస్తున్నాయన్నారు. జీవ వైవిధ్యం అటవీ సంరక్షణకు సంబందించిన హక్కు ఈ చట్టం ద్వారా గిరిజనులుకు ప్రభుత్వం కల్పించిందన్నారు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం -2006 అమలుతీరును ఆయన సంబందిత ఉన్నతాధికారులును అడిగి తెలుసుకున్నారు. చట్టం అమలులోనికి వచ్చిన నాటినుంచి రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తిగత మరియు ఉమ్మడి అటవీ హక్కుల క్రింద కలిపి ఇప్పటివరకు 6 .5 లక్షల ఎకరాలు భూములపై హక్కులు కల్పించడం జరిగిందన్నారు. దీనిలో వ్యక్తిగత పట్టాల క్రింద 2.2 లక్షల ఎకరాలపై హక్కులు కల్పించామన్నారు. అటవీ భూమిపై ఆదారపడి జీవిస్తున్న గిరిజనులకు సంప్రదాయక అటవీ నివాసితులకు పోడు పట్టాలు పొందే హక్కును వ్యక్తిగత పట్టా ద్వారా పొందుతున్నారన్నారు. చిన్నతరహా అటవీ ఉత్పత్తుల సేకరణ వినియోగం రవాణా మరియు అమ్మకపు హక్కులు ఉమ్మడి అటవీ హక్కుల ద్వారా పొందుతున్నారన్నారు. స్దానిక రంపచోడవరం ఐటిడిఎ పరిధిలోని మూడవ విడతలో సుమారు 21,419 ఎకరాలుకు సంబందించి 7,462 మందికి వ్యక్తిగత పట్టాలుకుగాను, 287 వన సంరక్షణ సమితులను ప్రభుత్వ ఆదేశాలమేరకు రద్దు పర్చి ఆయా భూములలో సుమారు 49,505 ఎకరాలుకు సంబందించి 230 కమ్యూనిటీలకు పట్టాలు జారీకి ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పట్టాలు పొందిన వారు ఏయే సహజసాగు ద్వారా ఏమేరకు గిరిజనులు ఆదాయాన్ని ఆర్జించుచున్నారు. కృత్రిమ సాగు చేపట్టి ఏమేరకు ఆదామాన్ని ఆర్జిస్తున్నారని ఆరా తీసారు. వంశపారంపర్యంగా ఎంతమంది గిరిజన కుటుంబాల వారు పట్టాలు పొందారు జీడి మామిడి, మామిడి నిమ్మదబ్బా సాగు ద్వారా ఆదాయాలను బేరీజు వేస్తూ అధిక దిగుబడులు సాధనకు వివిధ రకాలుగా రాయితీల ద్వారా ప్రోత్సాహాన్ని అందించాలని ఆదేశించారు. పట్టాలు పొంది కేవలం అటవీ ఫలసాయాల ద్వారానే జీవనాన్ని సాగుస్తున్న కుటుంబాలను కేటగిరిల వారీగా గణించాలని ఆదేశించారు. జిల్లాలో ఇళ్ల స్దలాల పట్టాలు జారీకి తీసుకున్న చర్యలును జిల్లా కలెక్టరు డి మురళీధర్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. రానున్న నాలుగు సంవత్సరాలుకుగాను భవిష్యత్తు అవసరాలను దృష్టిలో వుంచుకొని సంవత్సరానికి 5 వేలు ఎకరాలుచొప్పున భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. సక్రమంగా భూసేకరణ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

అనంతరం మండల పరిదిలోని తాళ్లపాలెం, భీమవరం గ్రామాలలో వున్న వన సంరక్షణ సమితులకు చెందిన భూములను వారు పరిశీలించారు. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే వన సంరక్షణ సమితులకు చెందిన భూములపై ఏవిధంగా కమ్యూనిటీ హక్కుల సంక్రమింపజేస్తున్నదీ ముఖ్యమంత్రి వర్యుల కార్యాలయ ముఖ్య కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ వారికి విశదీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ వ్యక్తిగత పట్టాలు జారీ, ఉమ్మడి అటవీ వనరుల నిర్వహణ హక్కులు సంక్రమణలపై ఆయన సాల్మన్ ఆరోఖ్యరాజ్ వారికి వివరించారు. 2005 డిశంబరు 13 నాటికి సాగులో భూములపై హక్కులు కల్పనకు మాత్రమే ప్రస్తుతం అవకాశముందన్నారు. లబ్దిదారులు వద్ద ఆదారాలు గ్రామసభల తీర్మాణాలు, సర్వేలు, జి.పి.ఎస్ సర్వేలు ఆదారంగా నిర్దేశిత తేదీనాటికి సాగు వున్నట్టు ధృవపడితేనే హక్కులు సంక్రమింపజేయడం జరుగుతుందన్నారు. అనంతరం స్దానిక పి.ఎం ఆర్. సి నందు స్దానిక శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి, డిసిసిబి చైర్మన్ అనంత బాబులు ముఖ్యకార్యదర్శులు, జిల్లా కలెక్టరు, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఐటిడిఎ పిఓల సమావేశమై గిరిజన ప్రాంత సమస్యలపై చర్చించారు. డిసిసిబి చైర్మన్ అనంత బాబు మాట్లాడుతూ ప్రకృతితోమమేకమై జీవిస్తున్న గిరిజనులుకు ప్రదాన ఆదాయ వనరు జీడి మామిడి మామిడి తోటలనేనని వాటిని విరివిరిగా పెంచుకోవడానికి అటవీ భూములపై హక్కుల సంక్రమింపజేయాలని గిరిజన ప్రాంతంలో విద్యపట్ల ఆసక్తి పెరగిందని బడిబయడి పిల్లల సంఖ్య బాగా తగ్గిందన్నారు. గిరిజనులు తాము సేకరిస్తున్న అటవీ ఫల సాయాలు, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలకల్పనకు చర్యలు పక్కాగా తీసుకొని దళారీ వ్యవస్దకు చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమాలలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు పి రంజిత్ బాషా, అటవీ శాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్‌లు శ్రీధర్, ఎ కె ఝా, జిల్లా జాయింట్ కలెక్టరు జి లక్ష్మిశ, అటవీ సంరక్షణాధికారి నాగేశ్వరరావు, జిల్లా అటవీశాఖాధికారి సునీల్‌కుమార్ రెడ్డి, ఐటిడిఎ పి.ఓ ప్రవీణ్ ఆదిత్య, ఎ వెంకటరమణ, ఏఎస్పీ బిందు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.